అమ్మ ఆదర్శ పాఠశాలల్లో

త్వరలో పనులు పూర్తి

మర్పల్లి పాఠశాలలో అమ్మఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న ఎంఈవో విద్యాసాగర్

- జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించిన అధికారులు
- పనులపై ఆరా

మర్పల్లి, జూన్ 11 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తైనట్లు ఎంఈవో విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మర్పల్లిలోని పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. 49 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, కొన్ని పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు జరిగాయన్నారు. సబ్జెక్టులవారీగా ఉపాధ్యాయులు లేరని, మండలంలో వివిధ గ్రామాల పాఠశాలల్లో 3,200లకు పైగా విద్యార్థులు ఉన్నారని, తిమ్మాపూర్ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారని, 12 మంది జీహెచ్ఎంలకు ఒకరే ఉన్నారని తెలిపారు. మండలంలో 63 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రభావం పదో తరగతి విద్యార్థులపై పడుతుందన్నారు. టీచర్ల బదిలీలలో ప్రభుత్వం మర్పల్లి మండలానికి టీచర్లను నియమించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి

కులకచర్ల : పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణానాయక్ తెలిపారు. మంగళవారం కులకచర్ల మండలం రాంరెడ్డిపల్లి, ముజాహిద్‌పూర్ గ్రామాల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నిర్వహిస్తున్న పాఠశాలల్లో వివిధ మరమ్మతుల పనులు పూర్తి చేసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, సీసీ వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల : రాంరెడ్డిపల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రామకృష్ణానాయక్

నల్లాల సర్వే పరిశీలన

రాంరెడ్డిపల్లి, ముజాహిద్‌పూర్ గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ నల్లాల సర్వేను ఎంపీడీవో రామకృష్ణానాయక్ పరిశీలించారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

వాతావరణం ఆహ్లాదంగా ఉండాలి

నవాబుపేట : అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని పులుమామిడి, చించల్‌పేట, యెల్లకొండ గ్రామాల్లో గల ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఎంపీడీవో అజయ్‌కుమార్ మంగళవారం పరిశీలించి పనులకు సంబంధించిన వివరాలను హెచ్ఎంలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం బడులు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పాఠశాలల వద్ద జరుగుతున్న పనులు ఏ మేరకు పూర్తయినవి.. జరిగిన పనులు నాణ్యతగా ఉన్నవా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వచ్చే సమయానికల్లా పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండాలని.. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో కలెక్టర్ చాలా సీరియస్‌గా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

నవాబుపేట : యెల్లకొండ ఉన్నత పాఠశాలలో బాత్రూం పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పాఠశాలలకు రంగులు

బొంరాస్‌పేట : ప్రభుత్వ పాఠశాలలు కొత్త దనం సంతరించుకుంటున్నాయి. బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న దృష్ట్యా వాటికి రంగులు వేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి వాటిని కల్పించడంతో పాటు చిన్న చిన్న మరమ్మతు పనులను చేపట్టారు. వీటితో పాటు రంగులు కూడా వేస్తున్నారు. దీంతో పాఠశాలలు కొత్తదనంతో కనిపిస్తున్నాయి.

బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలకు రంగులు వేస్తున్న సిబ్బంది

వివరాలు తెలుసుకుంటున్న ఎఫ్ఆర్వో

మైల్వార్ అడవి సందర్శన

బషీరాబాద్, జూన్ 11 : కర్ణాటక రాష్ట్రానికి చెందిన రైతులు మైల్వార్ రిజర్వు ఫారెస్ట్‌లో చెట్లను నరికి వేశారనే సమాచారంతో తాండూరు ఎఫ్ఆర్వో శ్యామ్‌సుందర్‌రావు మంగళవారం ఫారెస్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది, ఇస్మాయిల్‌పూర్‌తండా వాసులతో కలిసి అడవిలో చెట్లు నరికివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం చెట్లు నరికివేసిన వారి వివరాలు తండా వాసులను అడిగి తెలుసుకున్నారు. వారి పేర్లను సేకరించి పూర్తి సమాచారంతో కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. అటవీ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. గత కొన్ని రోజులుగా కర్ణాటక ప్రాంత రైతులు అటవీ భూమిలో ఉన్న చెట్లను నరికి చదును చేస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అడవిలో ఇరు రాష్ట్రాలకు సంబంధించి హద్దులు గుర్తించకపోవడంతోనే అటవీ భూమి ఆక్రమణకు గురవుతున్నట్లు అటవీ సమీప గ్రామాల ప్రజలు, రైతులు పేర్కొంటున్నారు. హద్దులు తేలేంత వరకు ఆక్రమణ ఆగదని ప్రజలు వాపోతున్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



తాండూరు : లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు

తాండూరు, జూన్ 11 : పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు నియోజకవర్గంలోని 237 మంది లబ్ధిదారులకు రూ.2,37,27,492 విలువగల చెక్కులను అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలో తులం బంగారం కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాను ఇస్తున్నాయన్నారు. తాండూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి యుద్ధ ప్రాతిపాదికన పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

70 మందికి అందజేత

బొంరాస్‌పేట : పేదల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బొంరాస్‌పేట, దుద్యాల మండలాలకు చెందిన 70 మంది మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నన్నారు. కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం కింద అందరికీ సహాయం అందేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమీబాయి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకట్‌గౌడ్, దుద్యాల తహసీల్దార్ దానయ్య, డిప్యూటీ తహసీల్దార్ రవి, ఆర్ఐ రవిచారి, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహులుగౌడ్, శేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

పంపిణీకి యూనిఫామ్ సిద్ధం

బొంరాస్‌పేట : విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న హెచ్ఎం రవీందర్‌గౌడ్

బొంరాస్‌పేట, జూన్ 11 : మండలంలోని పూర్యానాయక్‌తండా పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు యూనిఫాంలను హెచ్ఎం రవీందర్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం యూనిఫాంను కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకు ఇవ్వడం వల్ల సకాలంలో అందాయన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని రవీందర్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేఘ్యానాయక్, ఐకేపీ సీసీ యాదయ్య, వీవో అధ్యక్షురాలు చరిత, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలకు యూనిఫామ్ పంపిణీ

పెద్దేముల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొలతల ఆధారంగా ఆయా పాఠశాలలకు ఏకరూప దుస్తు(యూనిఫామ్)లను తయారు చేసి అన్ని పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేయడం జరుగుతుందని మండల ఏపీఎం బాలయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని బుద్దారం, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్, మన్సాన్‌పల్లి, మారేపల్లి పాఠశాలల్లో ఐకేపీ సీసీలతో కలిసి యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. మండలంలోని 61 పాఠశాలలకు 4,961 విద్యార్థుల్లో 2,550 మంది బాలురు, 2,411 మంది బాలికలు ఉన్నారన్నారు. యూనిఫామ్‌లను ఆయా పాఠశాలల వారీగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రాల్లో యూనిఫాం తయారు చేయించడం జరిగిందన్నారు. అందులో మండలంలోని 40 పాఠశాలలకు యూనిఫామ్‌లను ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని, బుధవారం మధ్యాహ్నం లోపు మిగతా 21 పాఠశాలలకు యూనిఫామ్‌లను పకడ్బందీగా పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ సయీద్, ఉపాధ్యాయురాలు గిరిజ, అంగన్‌వాడీ టీచర్ ఈలవతి, మాజీ సర్పంచ్ రుక్మీబాయి, ఇతర ఐకేపీ సీసీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దేముల్ : మన్‌సాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సిబ్బందికి విద్యార్థుల యూనిఫామ్‌లను అందజేస్తున్న మండల ఏపీఎం బాలయ్య, ఐకేపీ సీసీ సయీద్

బడీడు పిల్లల్ని సర్కారు బడుల్లో చేర్పించాలి

పరిగి మండల విద్యా శాఖ అధికారి హరిశ్చంద్ర

పరిగి, జూన్ 11 : బడీడు పిల్లల్ని సర్కారు బడుల్లో చేర్పించాలని పరిగి మండల విద్యా శాఖ అధికారి హరిశ్చంద్ర సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డలో ఇంటింటికీ తిరిగి పిల్లల్ని సర్కారు బడుల్లో చేర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌తోపాటు మధ్యాహ్న భోజనం, రాగి జావ అందిస్తుందని తెలిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యాబోధనతో చక్కటి ఫలితాలు సాధిస్తారని ఎంఈవో పేర్కొన్నారు. కార్యక్రమంలో బడిబాట కార్యక్రమం నోడల్ అధికారి గోపాల్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనకాచారి, కిష్టయ్య, ఉపాధ్యాయులున్నారు.

పరిగి : చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో హరిశ్చంద్ర

నవాబుపేట : విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం పాండు

ఇంటింటికీ తిరుగుతూ..

నవాబుపేట : బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ సర్కారు విద్యపై అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం చించల్‌పేట గ్రామ ఉన్నత పాఠశాల హెచ్ఎం పాండు అత్తాపూర్ గ్రామంలో విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సర్కారు బడుల్లో చదువుకుంటే జరిగే లాభాలు, సౌకర్యాలపై వివరిస్తూ కరపత్రాలను పంచుతున్నారు. యూనిఫామ్, ఉచిత బుక్స్, పుస్తకాలు, సర్కారు బడుల్లో చదువుకున్న రాజకీయ నాయకుల పేర్లు, విద్య కోసం ప్రభుత్వం ఖర్చు గురించి కూడా వివరంగా తెలియజేస్తున్నారు.

మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో..

కులకచర్ల : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ముజాహిద్‌పూర్ గ్రామంలో మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించారు. బడి బయట ఉన్న పిల్లలను బడులకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాములు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయులు వెంకటేశ్, పీడీ వెంకటేశ్వర్లు, మ్యాజిక్ బస్ సంస్థ సిబ్బంది ఉన్నారు.

కులకచర్ల : ముజాహిద్‌పూర్‌లో మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో బడిబాట

సీనియర్ నేత మృతి తీరని లోటు

కొడంగల్, జూన్ 11 : నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి మృతి రాజకీయంగా తీరని లోటని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మాజీ జడ్పీటీసీ హఠాన్మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ.. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి మండలంలో అండగా నిలిచి పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోనే రాజకీయంగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న వ్యక్తిగా కొనియాడారు.

ప్రతి రోజూ ధ్యానం చేయాలి

కులకచర్ల, జూన్ 11 : పాఠశాలలు ప్రారంభమవుతున్న తరుణంలో విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలల్లో 5 నిమిషాలు ధ్యానం చేయాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ అన్నారు. ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతుందనిని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ఉండేందుకు క్లాస్ రూంలో ప్రశాంత వాతావరణంలో విద్యను నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో ధ్యానాన్ని చేయించాలని సూచించారు. ఈ విషయంపై కూడా తల్లిదండ్రులు ఇదే అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు.

కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం

కొడంగల్, జూన్ 11 : కంటి చూపుపై అశ్రద్ధ వహించవద్దని, సకాలంలో వైద్యం అందిస్తే కంటి చూపు పదిలంగా ఉంటుందని ఆప్తాల్మిక్ నిపుణుడు లయన్ హరినాథ్‌నెహ్రూ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్, చైర్మన్, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, లయన్ కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రి, కొడంగల్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి పరీక్ష క్యాంపులో 30 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 20 మందికి కంటి శుక్లాల సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారిని లయన్ కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో తరలించి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రోగులకు పండ్లు, బిస్కెట్లను అందించారు. కార్యక్రమంలో వాసన్ కంటి ఆసుపత్రి వైద్యురాలు నయన, లయన్స్ క్లబ్ సభ్యులు దాసప్పయాదవ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అందుబాటులో పలు సేవలు

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, అవసరం మేరకు ఆపరేషన్‌లు నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చంద్రప్రియ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్‌ల నిర్వహణకు ప్రత్యేకంగా డా.మూర్తిని నియమించడం జరిగిందన్నారు. కొత్తగా డెంటల్ యంత్రం వచ్చిందని, దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎక్స్‌రే యంత్రం ఏర్పాటు కావడంతో ప్రస్తుతం నెలకు 300 మంది వరకు ఎక్స్‌రే తీయించుకుంటున్నట్లు తెలిపారు. గైనకాలజీ వైద్యులు అత్యవసరమని.. త్వరలో నియమించే ఆస్కారమున్నట్లు చెప్పారు. పోస్టుమార్టం గది నిర్మించడం జరిగిందని, అన్ని వేళల్లో పోస్టుమార్టం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎనస్థీషియా వైద్యుడు సాకేత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బొంపల్లి రాజు (ఫైల్)

అనారోగ్యంతో రిపోర్టర్ మృతి

పరిగి, జూన్ 11 : నమస్తే తెలంగాణ పరిగి టౌన్ రిపోర్టర్ బొంపల్లి రాజు అనారోగ్యంతో మృతిచెందారు. గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి చనిపోయారు. మంగళవారం పరిగి మండలం ఖుదావంద్‌పూర్ గ్రామంలో రాజు అంత్యక్రియలు నిర్వహించారు. పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి రాజు అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఎంపీపీ అరవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు గోపాల్, జగన్, శ్రీశైలం, ఎంపీటీసీ రవి, వివిధ పార్టీల నాయకులు క్రిష్ణ, రవికుమార్, గోపాల్, సుబ్బారెడ్డి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకారెడ్డి, గౌరవాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాకేశ్, నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్ హాజరయ్యారు.

ఏఈవోల నిరసన

బొంరాస్‌పేట రైతు వేదిక వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఏఈవోలు

బొంరాస్‌పేట, జూన్ 11 : మహబూబాబాద్ జిల్లాలో జీలుగ, జనుము రాయితీ విత్తనాల విషయంలో ఏఈవోలను అకారణంగా సస్పెండ్ చేసినందుకు నిరసనగా కొడంగల్ నియోజకవర్గంలోని ఏఈవోలు మంగళవారం బొంరాస్‌పేట రైతు వేదిక వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు ఐజాక్ హెరాల్డ్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్ మాట్లాడుతూ.. ఏవోలు చేయవలసిన లాగిన్ పనులను డీలర్లతో ఆన్‌లైన్ చేయించి దానికి ఏఈవోలను బాధ్యులను చేయడం సరికాదన్నారు. అసలు ఏఈవోలకు లాగిన్‌తో సంబంధం లేదని, అది పూర్తిగా ఏవోలు చేసుకోవాల్సిన పనులని పేర్కొన్నారు. వెంటనే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఏఈవోలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆసిఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతకు, రన్నర్ విజేతకు మంగళవారం స్థానిక నాయకులతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. - బషీరాబాద్, జూన్ 11

టీఎస్ క్యాబ్ వైస్ చైర్మన్‌గా సత్యయ్య ఎన్నిక కావడం అభినందనీయం

కులకచర్ల, జూన్ 11 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్యయ్యను టీఎస్ క్యాబ్ వైస్ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమని కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తెలిపారు. కులకచర్ల పీఏసీఎస్ నుంచి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

కొనసాగుతున్న రేణుకా ఎల్లమ్మ జాతర

తాండూరు రూరల్, జూన్ 11 : తాండూరు మండలం, కొత్లాపూర్‌లో రేణుకా ఎల్లమ్మ జాతర కొనసాగుతున్నది. జూన్ 22 వరకు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా మూడో మంగళవారం జాతరకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు విచ్చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. కొంత మంది అమ్మవారికి నైవేద్యం సమర్పించగా, మరికొంత మంది కోడి, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించున్నారు. జాతరలో పొరపాట్లు జగుగకుండా ఆలయ ఈవో శేఖర్ గౌడ్ అన్ని సౌకర్యాలు కల్పించారు.

రైతు భరోసా సకాలంలో ఇవ్వాలి

దోమ, జూన్ 11 : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులు పెట్టుబడి సాయం అందకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి వెంటనే పెట్టుబడి సాయం అందజేసే ప్రక్రియను ప్రారంభించాలని బొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ రఫీక్ పాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరాకు రూ.15వేల సాయాన్ని విడుదల చేసి ఆదుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మే, జూన్ నెలల్లోనే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసేదని గుర్తు చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

యాలాల, జూన్ 11 : యాలాల మండల చివరి సర్వసభ్య సమావేశానికి నేడు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి హాజరు కానున్నారని ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. మంగళవారం యాలాలలో విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. మండల పరిధిలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడంతోపాటు ప్రజా సమస్యలపై విస్తృతంగా అధికారులతో వివరణ తీసుకుంటారన్నారు. అనంతరం జుంటుపల్లి ప్రాజెక్టును సందర్శిస్తారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీని సన్మానిస్తారని ఆయన తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేత మల్కాపూర్

దోమ, జూన్ 1 : క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు నూతన ఉత్సాహాన్ని నింపుతాయని కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి రూరల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మోత్కూర్ వర్సెస్ మల్కాపూర్ గ్రామాల మధ్య హోరాహోరీగా సాగిన ఆటలో మల్కాపూర్ గ్రామం విజేతగా నిలిచింది. కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ విజేతకు రూ.30వేలు, రన్నరప్‌కు రూ.15వేలతో పాటు ట్రోఫీలను అందజేశారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.

PUBLIC NOTICE

General public are hereby put to notice that my client, Mr. Deen Mohammed Ashraf, S/o. Late Ahsan Ashraf entered into an Agreement of Sale Dated 06-09-2008 in respect of Land admeasuring Ac. 0-13 gts. in Sy.No. 64/e, situated at Chandippa Village and Gram Panchayat, Shankarpally Mandal, Ranga Reddy District from its lawful owner Mr. Jonnada Lingam, S/o. Dasharath, R/o. H.No. 4-67, Kojjagudem, Shankerpally, Rangareddy District.

That in furtherance of the Agreement of Sale Dated 06-09-2008, my client had paid substantial sale consideration and is intending to conclude the sale transaction at the earliest. Hence, the general public are hereby cautioned not to enter into any agreements including any agreement of sale or sale transaction with Mr. Jonnada Lingam or any other person acting on his behalf in relation to the land admeasuring Ac. 0-13 gts. in Sy.No. 64/e, situated at Chandippa Village and Gram Panchayat, Shankarpally Mandal, Ranga Reddy District.

In case if any person(s) enters into any contract or agreement or deals with Mr. Jonnada Lingam or any other person acting on his behalf in relation to the above mentioned property, they shall be doing so at their own costs and risk and the same will not be binding on my Client.

SCHEDULE OF PROPERTY

North: Land of Khaja Moinuddin